

# అడల్ట్స్ ఓన్లీ!

హోటల్ పాండ్య, రూం నెంబర్ 202 ముందాగి బజర్ నొక్కిందామె. ఆమెదే ఆలస్యం అన్నట్లుగా నొక్కీ నొక్కగానే రక్కున తెరుచుకుంది డోర్.

తలుపు తెరిచిన వ్యక్తినిచూసి పలకరింపుగా నవ్విందామె.

ఆమెకి బదులిచ్చి లోపలకి రమ్మన్నట్లుగా సైగ చేసాడతను.

ఆ ఆజ్ఞతో లోపలికి అడుగుపెట్టి తలుపు మూసిందామె.

మెల్లగా బెడ్ దగ్గరకి నడిచి అతని పక్కనే కూర్చుంది.

''నీ పేరేమిటి?'' ఆమె చేతిని అందుకుంటూ మృదువుగా అడిగాడతను.

''సాధన'' చిరునవ్వుతో చెప్పింది.

''వెరీనైస్'' ఆమె చేతిని నిమురుతూ అనడం అంటూనే పనిలో పనిగా ఆమెని నఖశిఖ పర్యంతం గమనించాడు.

ఐబ్రోపెన్సిల్‌తో ఆకృతిదాల్చిన కనుబొమలు, కాటుక దిద్దడంవల్ల వెడల్పుగా కనిపిస్తున్న కళ్లు...లిప్‌స్టిక్‌తో ఎర్రబడ్డ బుగ్గలు, ఎక్సర్‌సైజుతో సెక్సీగా కనిపిస్తున్న ఒళ్లు... మేకప్‌తో మెరుస్తున్న ఆమె అతనికి చాలా చాలా నచ్చింది.

అందుకే మెల్లగా భుజాలమీద చేతులేసి ఆమెని దగ్గరకి లాక్కున్నాడు.

అతనిది పొగరుబోతు ప్రాయం, ఆమెదీ అదే వయసు.

## సాధన

**- అగస్త్యప్రగడ హేమంత**

అన్నిటినీ మించి అడ్డంకుల్లేని ఏకాంతం.

అగ్నిలా ప్రజ్వరిల్లుతున్న కోరిక. ఇక చెప్పేదేం వుంది?

యవ్వనంలో కోరికలతో సతమతమయ్యే పడుచువాళ్లు కొందరు ఏకాంతంలో ఒకే బెడ్‌మీద ఎలా వుంటారో అలాగే ఉన్నారు వాళ్లు.

ప్రస్తుతం ఇద్దరూ స్వర్గంలో విహరిస్తున్నారు.

అప్పుడప్పుడు అధరామృతాన్ని తాగుతున్నారు.

ఆనందపుటంచుల్ని తాకుతున్నారు.

అరగంట గడిచింది.

అమరలోక విహారం పూర్తయింది.

అయినా మెత్తగా గుచ్చుకుంటున్న కలువమొగ్గల స్పర్శనీ, తేనెలూరుతున్న పగడాల్నీ అతను ఒదలలేక మరోసారి ఆమె చెక్కుటద్దాలపై తన నీడ చూసుకోవడం కోసం మెల్లగా పెదవులానించాడు.

మరో అరగంట గడిచింది.

స్వర్గవిహారం రెండో రౌండ్ పూర్తయింది.

''ఇంక చాలు...టైమవుతోంది'' సుతారంగా అతన్ని పక్కకి లాగి తోసేస్తూ అంది సాధన.

''అవనీ...కావాలంటే మీ కంపెనీకి మరో నాలుగువేలు పడేస్తాను. ఇంకొక్క గంట..'' అర్థింపుగా అడిగాడతను.

''ఊహూ...నేను వెళ్లాలి'' మెల్లగా అందామె.

''మీ మేడంకి నేను చెప్తాను. ఒక్క అరగంట ప్లీజ్...'' అర్థిస్తూనే ఫోన్‌ని అందుకోబోయాడతను.

చటుక్కున అతని చేతిమీద తన చేతినివేసి అతని ప్రయత్నాన్ని నివారించిందామె.




‘‘నీ అంత బాగా నాకు నచ్చినవాళ్లెవరూ లేరు. చాలామంది అమ్మాయిల్ని చూసానుగానీ వాళ్లెవ్వరూ నీ కాలిగోటికి కూడా పోలరు. అందుకే ఇంతగా అర్థిస్తున్నాను. అంతేతప్ప అమ్మాయిలకి కొరత వచ్చికాదు’’ కాస్తంత కోపంగానే అన్నాడతను.

‘‘సారీ డియర్...కావాలంటే మరోసారి కలుద్దాం. ఈసారికి నన్ను వదిలెయ్యండి’’ అర్థింపుగా అంది సాధన.

‘‘మళ్లీనా...అయితే చెప్పు. ఎప్పుడు? ఎక్కడ?’’ ఆత్రంగా అడిగాడతను.

‘‘ఈ సాయంత్రమే. ఐదుగంటలకల్లా మెడికల్ కాలేజీ దగ్గర కలుద్దాం’’ చెప్పి అతన్ని విడిపించుకుని బాత్రూంలోకి వెళ్లి తలు పేసుకుంది. సరిగ్గా పావుగంట తరువాత...

అప్పుడే విరిసిన పువ్వులా మంచుకి తడిసిన చిగురాకులా స్వచ్ఛంగా బయటకొచ్చింది సాధన.




ఒకవంతు టవల్‌తో నాలుగువంతుల ఆమె శరీరాన్ని కప్పడంలో పావువంతు మాత్రమే సక్సెస్ అయింది.

ఆమెనలా చూస్తూ అతను ఆగలేకపోయాడు.

ఆత్రంగా మరోసారి ఆమెని సమీపించబోయేలోపు అతని ఉద్దేశ్యాన్ని గమినించి ఆమె తల అడ్డుగా తిప్పింది.

ఆ సైగతో అతను వున్నచోటునే ఆగాల్సి వచ్చింది.

పదే పది నిముషాల్లో కడిగిన ముత్యంలా మారిపోయి మరోసారి అతనికి ఓ చిర్నవ్వు పడేసి బయటకి వెళ్లిపోయిందామె.

ఆమె వెళ్లిపోయినా మళ్లీ సాయంత్రం కలుసుకోబోతున్నాననే ధీమాతో హాయిగా నిట్టూర్చాడతను.

అప్పుడే విరిసిన పువ్వులా మంచుకి తడిసిన చిగురాకులా స్వచ్ఛంగా బయటకొచ్చింది సాధన. ఒకవంతు టవల్‌తో నాలుగువంతుల ఆమె శరీరాన్ని కప్పడంలో పావువంతు మాత్రమే సక్సెస్ అయింది. ఆమెనలా చూస్తూ అతను ఆగలేకపోయాడు. ఆత్రంగా మరోసారి ఆమెని సమీపించబోయేలోపు అతని ఉద్దేశ్యాన్ని గమినించి ఆమె తల అడ్డుగా తిప్పింది.

★★★

ఆమె చెప్పినదానికన్నా ఓ అరగంట ముందే మెడికల్ కాలేజీ దగ్గరికి చేరుకుని సాధనకోసం నిరీక్షించసాగాడతను.

ఐదయింది. ఆమె కనిపించలేదు.

మెడికల్ కాలేజీ స్టూడెంట్స్ గుంపులు గుంపులుగా బయటకొస్తున్నారు.

ఐదుంపావు అయింది. అప్పుడు వినిపించింది ‘‘హలో’’ అన్న తియ్యని పిలుపు.

చటుక్కున తలతిప్పి చూసాడతను.

ఎప్పుడు వచ్చిందో ఏమో సాధన నవ్వుతూ నిలబడి వుందక్కడ.

మామూలుగా లేదు. మేకప్ అసలేలేదు. సహజసిద్ధమైన ప్రకృతిలో రేకు విచ్చుకున్న తాజా రోజాలా చాలా స్వచ్ఛంగా వుంది. ఒక చేతిలో స్టెతస్కోప్, మరో చేతిమీద వైట్‌కోట్‌తో సంజీవినీ దేవతలా వుంది.

ఆమెనలా చూసి నివ్వెరపోయాడతను.

‘‘నువ్వు...మీరు...’’ ఆశ్చర్యంగా ఏదో అనబోయాడు.

‘‘రండి. కార్లో వెళుతూ మాట్లాడుకుందాం’’ డోర్ తీసుకుని ఎక్కి కూర్చుంటూ అంది. మంత్రముగ్ధుడిలా ఆమెని అనుసరించాడతను.

‘‘నన్ను ఇలా చూస్తుంటే ఆశ్చర్యంగా ఉందా?’’ నవ్వుతూ అడిగిందామె.

‘‘అవునుకానీ...ఎందుకిలా?’’

‘‘ఏం చేయను? డాక్టర్నయి పేదల్ని ఉద్ధరించాలన్నది నా లక్ష్యం. చెప్పాలంటే జీవితాశయం కూడా. అందుకు మా తమ్ముడి చావే కారణం. కానీ నా తండ్రి తాగుబోతు. తల్లి చదువులేని అసమర్ధురాలు. కుటుంబం గడవాలి. నా చదువు నడవాలి. నేను డాక్టర్ని కావాలి. అందుకే హైక్లాస్ కాల్‌గర్ల్‌గా అవతారం ఎత్తాను?’’ చెప్పి తేలిగ్గా నవ్విందామె.

‘‘నీ లక్ష్యసాధనకి ఇంక దారులే లేవా? చూసి చూసి ఈ దారికొచ్చావ్?’’ కొంచెం కోపంగానే అడిగాడతను.

‘‘ఆ...కనిపించాయి. కానీ ఏ దార్లో చూసినా నావైపు ఆబగా చూసే మగాళ్లే కనిపించారు. వాళ్లనుంచి నా శీలాన్ని భద్రంగా దాచుకుని బతుకీడ్చడం నాకు దుర్భరమైంది. అందుకే శీలాన్ని పణంగా పెట్టి హేపీగా బతికేస్తున్నాను’’ చెప్తుంటే అప్రయ్నంగా ఆమె కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

అది చూస్తుంటే ఎందుకో తెలీదు గానీ అతని మనసూ ఆర్ద్రమైంది. జీవితంలో అన్నీ సాధించాడతను. కానీ ఏదీ తృప్తినివ్వలేదు. ఆఖరికి రోజుకో అమ్మాయిని అనుభవిస్తున్నాసరే అతనికి ఆనందం కలగలేదు. కానీ సాధన,

## A జోక్స్

**హుషారు**

‘‘ఏమిటండీ...ప్రతిరోజూ ఆఫీసు నుంచి అలసిపోయి చాలా నీరసంగా వచ్చేవారు. ఈరోజేంటి ఇంత హుషారుగా వున్నారు?’’ అడిగింది భార్య.

‘‘మా సెక్రటరీ నెల తప్పిందిలే’’ అనేసి నాలిక్కరుచుకున్నాడు భర్త.

★★★

**మీరే కదా!**

‘‘ఇంత అర్ధరాత్రి వరకూ ఎక్కడ తిరిగొస్తున్నావు?’’ అడిగాడు భర్త.

‘‘మీ ఫ్రెండ్ వచ్చి సినిమాకి రమ్మంటే వెళ్లా’’ చెప్పింది భార్య.

‘‘వాడితో నీకు షికార్లేంటి?’’

‘‘మీరే కదా అప్పడప్పడూ వస్తూ వుంటాడు కొంచెం చూస్తుండమని చెప్పారు’’ అంది భార్య.

-ఆర్.ఆర్.మోహన్‌రావు (హైదరాబాద్)

★★★

**సంతోషం**

‘‘ఏరా పెంచలయ్యా! నీ భార్య పక్కింటి వాడితో లేచిపోయినా తెగ సంబరంగా వున్నావేంటి?’’

‘‘నేనూ వాడి భార్య లేచి పోదామని ఎప్పటి నుంచో అనుకుంటున్నాం. కానీ నా భార్య ఇన్నాళ్లూ అడ్డుగా నిలిచింది. ఇప్పడా పీడ విరుగుడైపోయింది’’ సంతోషంగా చెప్పాడు పెంచలయ్య.

-చెంగల కృష్ణమూర్తి (లింగన్నపాలెం)

★★★

# ఆచి తూచి మాట్లాడండి

మానవుడికి వున్న అమూల్యమైన శక్తి భాష, అభివ్యక్తీకరణ! గుహల్లో జీవించిన కాలంలో సైగల ద్వారా అరుపుల ద్వారా భావ వ్యక్తీకరణ చేసిన మానవుడు కాలక్రమేణా భాషని కనిపెట్టి అత్యున్నత స్థాయిని చేరుకున్నాడు. కేవలం భావ వ్యక్తీకరణకే గాక మానసిక వికాసానికి, జీవన ప్రమాణాన్ని పెంచుకోవడానికీ భాష తోడ్పడింది. భాషే మిగిలిన జంతువుల నుండి మానవుడ్ని వేరుచేసింది.

'అతి సర్వత్ర వర్జయేత్' అన్నారు. ఏదైనాసరే ఎక్కువైతే వెగటు కలిగిస్తుంది. మాటల విషయంలోనూ అంతే. భావ వ్యక్తీకరణ చేయకుండా భావాలని గుండెలోనే నొక్కిపెట్టడం ఎంత అభివృద్ధి నిరోధకమో ఎక్కువగా మాట్లాడటం కూడా అంతే విపరీత పరిణామాలకి దారి తీస్తుంది.

**జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తులు ఏనాడూ వ్యర్ధమైన మాటలు మాట్లాడరు. వారి చేతలే మాట్లాడుతాయి.**

కత్తిని గృహిణి కూరగాయలు తరగడానికి ఉపయోగిస్తే డాక్టరు ప్రాణాలు నిలపడానికి ఉపయోగిస్తాడు. దాన్నే హంతకుడు ప్రాణాలు తీయడానికి ఉపయోగిస్తాడు.

దుఃఖంలో వున్నవారిని ఓదార్పు మాటలద్వారా ఎలా శాంతపరచవచ్చో అలాగే సంతోషంగా వున్న ఒక వ్యక్తిని వ్యంగ్యంగా మాట్లాడి అతని మనసు గాయపరచవచ్చు. పోకిరి వ్యక్తుల కామెంట్స్‌కు గురై ఆత్మహత్యలు చేసుకున్న అమ్మాయిలు వున్నారు. కుటుంబ సభ్యుల్లోనే మాటా మాటా వచ్చి ఆత్మహత్యలు చేసుకున్న వ్యక్తులూ వున్నారు. కాబట్టి మాటల ప్రభావం మనసులపై ఎంతగా వుంటుందో అర్ధం చేసుకోవచ్చు. ప్రేమతో కూడిన ఒక చిన్న మాట ఒక వ్యక్తి జీవితంలో వసంతాన్ని పూయిస్తుంది. అదే నిరసనతో కూడిన మాట గుండెలో తుఫానుని రేపుతుంది.

మాటలకున్న విలువ ఏమిటో ప్రముఖుల జీవితాలను గమనిస్తే మనకు అర్ధం అవుతుంది. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తులు ఏనాడూ వ్యర్ధమైన మాటలు మాట్లాడరు. వారి చేతలే మాట్లాడుతాయి. పైగా వారు మాట్లాడే ప్రతి మాటకి చుట్టూవున్న వ్యక్తులు ఎంతో విలువనిస్తారు. రాజకీయ నాయకులు వివిధ రంగాలకి చెందిన ప్రముఖులు మాట్లాడే ప్రతి చిన్న మాటా పత్రికల్లో వార్తలుగా రావటం మనం గమనిస్తూనే వుంటాం. ఈ నేపథ్యంలో అతిగా, అనవసరంగా మాట్లాడే వ్యక్తులు కూడా మనకు సమాజంలో కనిపిస్తుంటారు. వీరికి మాట్లాడకపోతే తోచదు. ఏదో ఒకటి మాట్లాడాలి. వినడానికి ఎవరో ఒకరు వుండాలి. అంతే. మాట్లాడేస్తుంటారు. అంతగా కాకపోయినా ప్రతి మనిషీ అనేక సందర్భాలలో తనకు తెలియకుండానే అనవసరంగా మాట్లాడుతుంటాడు. ఈ అనవసరపు మాటలవల్ల ఉపయోగం లేకపోగా అప్పుడప్పుడు లేనిపోని సమస్యలు ఎదురవుతుంటాయి. అనవసరంగా ఎగతాళి మాటలు మాట్లాడి స్నేహాలను తెంచుకునేవారున్నారు. ఇతరుల విషయంలో జోక్యం చేసుకుని మాటా మాటా పెరిగి హత్యలకు గురయినవారూ వున్నారు. కాబట్టి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వుండాలి.



## నష్టాలు:-

అనవసరపు మాటల వల్ల కొన్ని నష్టాలున్నాయి.

1 ఎక్కువగా మాట్లాడ్డం వల్ల మన జీవితకాలం తగ్గిపోతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

2 అతిగా వాగడం వల్ల (ఒకవేళ మీరు హాస్యం ఒలికించినా) వాగుడుకాయ అని, జోకర్ అని పనిలేనివాడనీ ముద్ర పడిపోయే అవకాశం కలదు.

3 అనాలోచితంగా మాట్లాడ్డం వల్ల స్నేహాలు చెడిపోయే అవకాశం వుంది.

4 కబుర్లు మన పనులకు ఆటంకం కలిగిస్తుంటాయి.

సాహిత్య ప్రక్రియలు భాషని సద్వినియోగపరిచేవి. అయితే ఉబుసుపోని కబుర్లు, ద్వంద్వార్ధాలు, కామెంట్స్, బూతులు మొదలగునవి భాషని దుర్వినియోగపరిచే ప్రక్రియలు. మనం మాట్లాడే మాటలు మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాలి. కావున అతిగా మాట్లాడి అనర్ధాన్ని కొనితెచ్చుకోకండి.

**-పి.వి.రామారావు**

ఆమెతో కలయిక, ఎందుకోగానీ అతనిలో అదోరకం నూతనోత్తేజాన్ని కలిగించాయి.

అందుకే ఆమెని మళ్లీ కలవాలనీ, అంతగా ఆరాటపడ్డాడతను.

ఇప్పుడు ఆమె కథ విన్నాక ఆమెమీద జాలి కలిగింది. అదే క్షణంలో హఠాత్తుగా ప్రేమ పుట్టుకొచ్చింది.

ఆ నిముషంలోనే అతనో నిర్ణయానికి వచ్చేశాడు. వెంటనే కారాపేశాడు. ఎటూ కాకుండా చెట్టుప్రక్కన అతనలా కారు ఆపడం ఆమెకి ఆశ్చర్యం కలిగించింది.

''ఏమిటిక్కడాపారు?'' అయోమయంగా అడిగింది.

''ఒక్క విషయం అడుగుతాను చెప్తావా?''

''ఏమిటి?''

''నీకు పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం ఉందా?''

ఆ ప్రశ్నకి ఫక్కున నవ్విందామె.

''ఉంది. కానీ చేసుకునేదెవరు?'' నవ్వుతూనే అడిగింది.

''నేను'' ఠక్కున అన్నాడతను.

ఆ మాటకి ఆమె ముఖంలో నవ్వు మాయమైంది.

''మీ...మీరు...మీరంటున్నది?''

''నిజమే''

''అసలు నేనేవిటో తెలిశాక కూడా ఇలా మాట్లాడుతున్నారంటే...నో''

''నీ గతం నాకనవసరం సాధనా. నువ్వు నాక్కావాలి అంతే''

''నేనే కావాలని ఎందుకనుకుంటున్నారు?''

''నువ్వు నాకు నచ్చావు''

''అందం శాశ్వతంకాదు''

''నేనడుగుతున్నది నీ అందాన్ని చూసికాదు''

''అయినా నేను మిమ్మల్ని పెళ్లి చేసుకోలేను. ఎందుకంటే నా అందానికి ఖరీదుకట్టి నా డాక్టరేట్‌ని ఖరీదు చేసుకున్న నేను అనుక్షణం మీకు సుఖాన్నందించగలనేమోగానీ ప్రేమని అందించలేను. మీకు భార్యనయ్యే అర్హత నాకులేదు. అందుకే నన్ను క్షమించండి'' చెప్పి డోర్ తీసుకుని దిగి వెళ్లిపోయిందామె.

ఒంటరిగా వెళుతున్న సాధనని చూస్తూ నిశ్చేష్టుడైపోయాడతను.

క్రమక్రమంగా అతని పెదవులమీదకి చిరునవ్వు చేరుకుంది.

ఎక్కడో చదివిన చాణక్యుడి వాక్యం గుర్తొచ్చింది.

'లక్ష్యసాధన ముఖ్యంగానీ తత్సాధనకి ఏ మార్గం అనుసరించారనేది అనవసరం'.